నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
1 మార్చి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు





# విద్యార్థి... విజయీభవ..!

## హలో విద్యార్థులూ..

నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. ఇంటర్ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఇన్విజిలేటర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఇంటర్ బోర్డు ఇప్పటికే నియమించింది.. పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి. ఇందుకోసం పరీక్షల ప్రణాళికను తయారు చేసుకోవాలి. విశ్రాంతితో పాటు, పరీక్షలు రాసే విధానంలో చక్కటి మెలుకువలు పాటిస్తే ఆయా సబ్జెక్టుల్లో పట్టు పెంచుకోవడంతో పాటు మంచి మార్కులు సాధిస్తారు. పరీక్ష సందర్భంగా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావాలని కోరుకుంటున్నాం..

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

నేను మీ ఇంటర్ పరీక్షను. మిమ్మల్ని నేడు కలుసుకోబోతున్నందుకు ఆనందంగా ఉంది. ప్రతి ఏటా మార్చిలో మిమ్మల్ని మిమ్ముల్ని కలుస్తున్నా.. నాకు ఎంతో ఆనందంగా ఉంది.... ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని నేను కోరుకుంటున్నాను. అధికారులు సైతం పరీక్షలకుఅన్ని ఏర్పాట్లు చేశారు. ఇక మీ రాక కోసం ఎదురు చూస్తున్నా. మరి మీరు కూడా సిద్ధమే కదా? ఇప్పటికీ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పూర్తయ్యాయి. థియరీ పరీక్షలకు సంబంధించి కళాశాలల ప్రిన్సిపాల్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఇంటికి గడప ఎంత ముఖ్యమో మీ ఉన్నత చదువులకూ నేను అంతే అవసరం. పరీక్షల టైంలో నిర్లక్ష్యాన్ని వీడండి.. భయాన్ని పారదోలండి. సత్ఫలితాలను ఆశించండి. నేను చెప్పే కొన్ని సూచనలు పాటించి పరీక్షల్లో విజయం సాధించండి. పరీక్షలు రాసి విద్యార్థులకునిద్ర..ఆహారపుఅలవాట్లు కీలకమనే విషయాన్నీ గుర్తుంచుకోండి ప్రణాళిక ప్రకారంగా చదివితేనే ప్రయోజనం ఉంటుంది. ఉదయం 4 నుంచి 6 గంటల వరకు మనసు ప్రశాంతంగా ఉంటుందని. చదివిన అంశాలు ఎక్కువ గుర్తుంటాయని విద్యా నిపుణులుసూచిస్తుంటారు ఈసమయాన్నిసద్వినియోగం చేసుకోండి. కొందరు పరీక్ష ముందు రోజు రాత్రి సమయంలోనిద్రపోకుండాచదువుతుంటారు. ఇలా చేస్తే మర్నాడు పరీక్ష సరిగా

### నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

రాయలేరు. పరీక్షల సమయంలో ప్రతిరోజు చదివేంత ముఖ్యమో పరీక్ష రాయాలంటే విశ్రాంతి కూడా అంతే ముఖ్యం ప్రతిరోజు 7–8 గంటల వరకు నిద్రకు కేటాయించాలి. వెంటవెంటనే రకరకాల సబ్జెక్టులను చదవకూడదు. పరీక్షలు ముగిసే వరకు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలి. కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది. ఈ పరీక్ష జరిగే రోజుల్లో పాఠ్యాంశాలపై ఏకాగ్రత పెంచుకోవాలి. వినోదాలకు దూరంగా ఉండాలి. ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు సాధించేందుకు ఆస్కారంగా ఉంటుంది. మానసిక ప్రశాంతత.. ఆత్మవిశ్వాసం అవసరం : మీరు మొదటిసారిగా ఇంటర్ బోర్డు పరీక్షలను ఎదుర్కోవడం కొంత కష్టంగానే ఉంటుంది. అవగాహన లేమి, ఆందోళన ఇతరత్రా కారణాలు మిగతా 3వ పేజీలో



వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యతను పిల్లలు మరిచిపోతున్నారు.. అనేకమంది వృద్ధులు చావలేక బ్రతుకుతున్నాం అనే ఆవేదనలో ఉన్నారు.. పిల్లల ఉన్నతికి ఎంతో కృషి చేసిన తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు వృధాప్యంలో అనుభవిస్తున్నారు. వృద్ధాశ్రమాల పేరుతో కొంతమంది వృద్ధుల నోటికాడి కూడును మెక్కేస్తున్నారు. ఇది ఒక వ్యాపార జాడ్యంలా విస్తరిస్తోంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఈ వృద్ధాశ్రమాలు వృద్ధుల పెన్షన్ లను. కాచేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. అయితే ఈ వృద్ధాశ్రమ నిర్వాహకులు వృద్ధులకు ప్రభుత్వ ఇస్తున్న పెన్షన్లను తీసుకొని చాలీచాలని భోజనం పెడుతూ గడుపుకుంటున్నట్లు. తెలుస్తోంది. పెన్షన్లు తీసుకొని భోజనం పెడుతున్న ఆశ్రమాలు వృద్ధులకు అవసరమైన మందులకు డబ్బులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సత్తెనపల్లి ప్రాంతంలో ఇలాంటి ఆశ్రమాలు కోకొల్లలుగా పుట్టుకొస్తున్నట్లు తెలుస్తోంది. కొంతమంది వృద్ధాశ్రమ నిర్వాహకులు వృద్ధుల కోసమే ఆశ్రమాలు ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకుంటూ దాతల దగ్గర నుండి పెద్ద ఎత్తున విరాళాలు వసూలు చేయడంతో పాటు, వృద్ధుల పెన్షన్లను కూడా దోచుకుంటున్నారు. దీనిపై అధికారులు. నిఘా పెట్టి పరిశీలిస్తే వృద్ధాశ్రమ నిర్వాహకుల దందాలు బయటపడతాయనటంలో ఎలాంటి సందేహం లేదు....

- సత్తెనపల్లి, మేజర్ న్యూస్



# వృద్ధాశ్రమాల పేరుతో వ్యాపారం

- పింఛన్లు దండుకుంటున్న కొందరు ఆశ్రమ నిర్వాహకులు
- ఇక్కట్ల పాలవుతున్న వృద్ధులు
- పట్టించుకోని అధికారులు
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆశ్రమాలు

వృద్ధాప్యపింఛన్ తీసుకొని భోజనాలు, వసతి కల్పిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు కొంతమంది వృద్ధులు. మందులు ఇతర ఖర్చులకు డబ్బులు డబ్బులు ఇవ్వటం లేదని ఆందోళనలో ఉన్నారు. జీవిత చరమాంకంలో వారి ఆలనా పాలన చూడాల్సిన పిల్లలు బాధ్యతలను మరచి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఒంటరిగా వదిలేస్తున్నారు. ఇలాంటి వారి కోసం సమాజ సేవకై వృద్ధాశ్రమాలు నడుపుతున్నామని చెబుతున్నా కొంత మంది నిర్వాహకులు మానవత్వం మరచి వ్యహరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అనారోగ్య సమయంలో ఆసుపత్రి ఖర్చులు, రోజు వారి మందులు కోసం దాచుకుంటున్నా వృద్ధాప్య పింఛన్లు నగదు తీసుకుంటూ నాసిరకం భోజనం, వసతి కల్పిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సత్తెనపల్లి పరిసర ప్రాంతాలో కొంత మంది పలు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేశారు. కొంత సొంత నగదుతో పాటు దాతల సహకారంతో వృద్ధులకు భోజనం, వసతి మిగతా 3వ పేజీలో

## విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**రంజాన్ పై పోటీ పరీక్షలు**

**విజేతలకు రూ.2 లక్షల విలువైన బహుమతులు అందజేత**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




మొట్టమొదటిసారిగా మొహమ్మద్ ప్రవక్త గురించి అవగాహన పెంపొందించేలా పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. రంజాన్ సందర్భంగా గుంటూరులోని అంజుమన్-ఎ-ఇస్లామియా ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించి రంజాన్ వ్యాస రచన మరియు తరానాల పోటీలలో విజేతలకు శుక్రవారం స్థానిక అంజుమన్ -ఏ -ఇస్లామియా పాఠశాలలో బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నవయసు నుంచే ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. పవిత్ర ఖురాన్ గ్రంథంలోని కరుణ, ప్రేమ, దయ, ఎదుటివారికి సాయపడటం వంటి సద్గుణాల గురించి తెలుసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్రాంతి సంబరాలు, క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని, ఇప్పుడు రంజాన్ సందర్భంగా పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తున్నామని వెల్లడించారు. పవిత్ర రంజాన్ మాసంలో పేద వారికి సాయం చేయడం, తోటి వారిని సన్మార్గంలో నడిపించడం ప్రధానమని పేర్కొన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు. విద్యార్థి దశలో పోటీతత్వం అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. రంజాన్ సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ విజేతలేనని, పోటీ పరీక్షల్లో పాల్గొనడమే విజయమని అన్నారు. విద్యార్థి దశలో వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు మరియు రూ.లక్ష విలువైన కన్సొలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంజుమన్-ఎ-ఇస్లామియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక కష్టాల్లో కూడా 3.22లక్షల కోట్ల బడ్జెట్

**పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బడ్జెట్పై శుక్రవారంహర్షం వ్యక్తం చేశారు. ఉపాధి ఉద్యోగ వ్యవసాయ రంగాలకే కాక అన్ని రంగాలు అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నాంది పలుకుతూ జరిగిన బడ్జెట్ రూపకల్పనను ధూళిపాళ్ల అభినందించారు. ప్రజపాలనలో ప్రజారంజక బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం విడుదల చేసినదని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## టైలర్స్‌ను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామం లో టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ కి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మానంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ టైలర్స్ దేశానికి ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు ఈ సందర్భంగా టైలర్ లక్ష్మణాచారి మాట్లాడుతూ టైలర్స్ కి గవర్నమెంట్ నుంచి ఎలాంటి ప్రోత్సాహాలు లేక వెనుకబడి ఉన్నామని గవర్నమెంట్ ఏదైనా మాకు ప్రోత్సాహం అందిస్తే మా అభివృద్ధిని దోహద పడిన వాళ్ళు అవుతారని అదేవిధంగా ఈ మధ్యకాలంలో టెక్స్టైల్స్ రంగం వచ్చి మా టైలర్స్ వృత్తి కోల్పోవడానికి కారణం అవుతుందని మాకు కూడా గవర్నమెంట్ కళ్ళు తెలిసి మాకు ప్రోత్సాహాలు అందించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో శేషగిరి వెంకటేశ్వర్లు శిరసనగండ్ల లక్ష్మణాచారి అరవపల్లి నరసింహారావు గజ్వేల్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్

- **సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా కేటాయింపులు**
- **కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయని జనసేన నేతలు శుక్రవారం అభిప్రాయపడ్డారు.గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు, మూలధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయి. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయింది. రూ.3,22,359 కోట్లతో ప్రణాళికాబద్ధంగా రూపొందిన బడ్జెట్ ఇది. సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వ విధానాన్ని తెలియజేస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటికే అందిస్తున్న పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నాం. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారం అన్నదాతలకు భరోసానిచ్చేలా ఏడాదికి రూ. 20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా 'అన్నదాత సుఖీభవ' పథకానికి ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. సాగు నీటి రంగానికి రూ.18,019 కోట్లు కేటాయింపులు శుభపరిణామం. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి వాక్కు అనుసారం గ్రామీణాభివృద్ధికి రూ.18,890 కోట్ల భారీ కేటాయింపులు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయి. నిధుల లేమి అనేదే లేకుండా గ్రామాల్లో అభివృద్ధి ఊపందుకోవడానికి ఈ బడ్జెట్ బాటలు వేస్తుంది. గ్రామాలకు కావల్సిన వసతులు, సౌకర్యాల కల్పనకు ఈ కేటాయింపులు దోహదం చేస్తాయి. జల్ జీవన్ మిషన్ పథకానికి బడ్జెట్ లో ప్రాధాన్యం దక్కడం సంతోషంగా ఉంది. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కు రాష్ట్ర వాటా కూడా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. వచ్చిన నిధులను ప్రణాళిక లేకుండా ఇష్టానుసారం వ్యయం చేశారు. జల్ జీవన్ మిషన్ ను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2028 వరకు గడువు పొడిగించడం మన రాష్ట్రానికి ప్రయోజనకరమైన విషయం. వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వ్యవసాయ బడ్జెట్ కేటాయింపులు చెబుతున్నాయి. ఆక్వా రైతులకి విద్యుత్ యూనిట్ ధరను రూ.1.50పై. చేయడం హర్షణీయం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇతోధిక సహకారం అందిస్తోంది. జల్ జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా మన రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు ఇస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కి, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా అభినందనలు.

# విశ్రాంత జీవితం.. ప్రశాంతంగా సాగాలి

**పదవి విరమణ చేసిన ఎంపీడీవో పి జె విలియమ్స్ ఘన సన్మానం**






**ముప్పాళ్ళ,మేజర్ న్యూస్ :** విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని ఎంపీడీవో పి జె విలియమ్స్ పదవి విరమణ సన్మాన సభలో వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా పదవి విరమణ చేస్తున్న విలియమ్స్ కు ఏర్పాటుచేసిన సన్మాన సభలో పలువురు ఎంపీడీవోలు తాసిల్దారులు శాఖ పరమైన సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిజె విలియమ్స్ సౌమ్యుడని క్షేత్రస్థాయి నుంచి ఎదిగి అవిశ్రాంతంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించారన్నారు. అనంతరం విలియమ్స్ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందన తెలియజేశారు. ఈ పదవి విరమణ వీడ్కోలు సభలో ముప్పాళ్ళ తహసిల్దార్ భవాని శంకర్, రాజుపాలెం ఎంపీడీవో సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీప్రసాద్ , ఇ వో పిఆర్డి రూపవతి,పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు,

## పల్నాటి పుల్లరి పోరాట యోధుడు కన్నెగంటి 103 వ వర్ధంతి వేడుకలు

**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో స్వాతంత్ర సమరయోధులు పుల్లరి పోరాట యోధుడు కన్నెగంటి 103 వ వర్ధంతి వారోత్సవాల ముగింపు కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల కన్నెగంటి హనుమంతు ఫాండేషన్ కమిటీ అధ్యక్షులు నారాయణపురం శ్రీనివాసరావు పాల్గొన్నారు కన్నెగంటి హనుమంతు రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయన ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. చివరిగా విద్యార్థినిలకు సైన్స్ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా బడ్జెట్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అణుదాడిలో విధ్వంసమైన హిరోషిమా నగరం లేచి నిలబడగా లేనిది... ఆర్థిక విధ్వంసం జరిగిన ఏపీని తిరిగి నిలబెట్టలేమా?" అన్న సీఎం నారా చంద్రబాబునాయుడు మాటల స్ఫూర్తితో రూపొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2025-26 లో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేయడం అభినందనీయమని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించడంతో పాటు, తెలుగు భాషాభివృద్ధికి రూ. 10కోట్లు కేటాయిస్తూ... తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం తెలుగు భాషకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండటం శుభపరిణామన్నారు. ప్రజలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలను తెలుగుదేశంపార్టీ పూర్తిగా నెరవేరుస్తూ... ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని, రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని కొనియాడారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు



కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. తల్లికి వందనానికి రూ. 9,407 కోట్లు, వ్యవసాయరంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు, జలవనరులశాఖకు రూ. 18,019 కోట్లు, విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ. 47,456 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ. 8,159 కోట్లు, మైనారిటీలకు రూ. 5,434 కోట్లు, రోడ్లకు రూ. 8,785 కోట్లు, పరిశ్రమలకు రూ. 3,156 కోట్లు, మత్స్యకారులకు

- అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు
- తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు
- రాష్ట్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

ఆర్థికసాయం కింద రూ. 230 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ. 27,518 కోట్లు ఇలా అన్ని రంగాలకు నిధులు కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతుందని, గతంలో సంక్షేమానికి నిధులు కేటాయించి ఇతర అవసరాలకు మళ్లించి బడుగు బలహీనర్గాలను దగా చేశారని మండిపడ్డారు. కానీ నేటి బడ్జెట్‌లో ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం కలిగిందని మోహనకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# జనసేనపార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

**బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరావు పిలుపు**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మార్చ్ 14వ తేదిన పిఠాపురంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జరగబోతున్న సంగతి తెలిసిన విషయమే. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి గుంటూరు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో ఉన్న జిల్లా కమిటీ, పట్టణ సభ్యులు, మండల, పట్టణ మరియు వార్డు అధ్యక్షులు అందరితో కలిసి ఈ సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సూచనలు, ఆలోచనలు స్వీకరించి తర్వాత వారి వారి ప్రాంతాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని జన సైనికులు, వీర మహిళలు మరియు కార్యకర్తలు అందరు జరగబోనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సమావేశానికి విచ్చేసే విధముగా చూడాలని కోరారు. మళ్ళీ మార్చి 14లోపు మరో సమావేశం ఏర్పాటు చేస్తామని ఆరోజు అంతిమ ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సంకురి శ్రీనివాసరావు, నిమ్మల రమణ, ఆయ్ శెట్టి శ్రీనివాసరావు, జిల్లా మరియు నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వీర మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామకృష్ణ గురుకులంలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**రెంటచింతల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా రెంటచింతల మండలం కేంద్రంలోని రామకృష్ణ గురుకులం పాఠశాలో పాఠశాలలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహించినవంటి సైన్స్ ప్రోజెట్ లను మరియు డ్రాయింగ్ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సర్.సి.వి. రామన్ మరియు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అందరికీ సైన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిష్కారం దక్కేనా..?

**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గిమండల కేంద్రమైన ఇందిరమ్మ కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నాయి. కాలనీలోకి వచ్చే రహదారి మొత్తం ఆక్రమణకు గురిఅవుతున్నదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లానా ఫలితం లేకుండా పోతోంది అని స్థానిక కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. చివరికి ఈ యొక్క సమస్య పరిష్కరించవలసిందిగా స్పందన కారిక్రమంలో జిల్లా కలెక్టర్ వారికి అర్జీ పెట్టినప్పటికీ పట్టించుకునవారులేరని తెలిపారు. గతంలోకూడా ఈ కాలనీ యొక్క ప్రదాన రహదారి మళ్లీ ఇప్పుడు ప్రభుత్వ రహదారిని ఆక్రమించి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో కాలనీ వాసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనలు చేపట్టారు.

## విద్యార్థి.. విజయీభవ..!

(మొదటి పేజీ తరువాయి)

మిమ్ముల్ని వేధిస్తుంటాయి. ప్రశ్నపత్రం ఎంత కఠినంగా వస్తుందో, ఎలా రాయాలో, తక్కువ మార్కులు వస్తే చదువులో వెనుకబడి పోతామేమో అనే ప్రశ్నలు ఆందోళనకు గురి చేస్తుంటాయి. వీటి గురించి ఆలోచించకండి.. పరీక్ష బాగా రాయగలను అనే పాజిటివ్ దృక్పథంతో ఉండండి మనసును ప్రశాంతంగా ఉంచుకుంటే ఎలాంటి భయాలూ ఉండవు. కొందరు పరీక్షకు వెళ్లే క్రమంలో బస్సుల్లోనో, ఆటోల్లోచదువుతుంటారు. ఇలా చేయడం సరికాదు. పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా చేరుకునేలా ప్రణాళిక చేసుకోవాలి. పరీక్షల్లో జవాబు పత్రాలపై లైన్లో చక్కగా ఉండి చక్కని చేతిరాత కనిపించాలి ఆంగ్ల మాధ్యమంలో కానీ, తెలుగులో కానీ చక్కటి వాక్య నిర్మాణం ఉండాలి. ప్రశ్నకు తగ్గట్లు జవాబులు అర్థవంతంగా, చిన్న చిన్న వాక్యాల నిర్మాణంతో ఉండాలి. రిపీట్ వాక్యాలు ఉండకూడదు. మీరు రాసే జవాబులు అర్థవంతంగా ఉంటే మార్కులు కూడా బాగా వేయటానికి అవకాశం ఉంటుంది. మీరు రాసే జవాబులు ప్రశ్నాపత్రాలను మూల్యాంకనం చేసే లెక్చరర్ కు అర్థమయ్యేలా ఉండాలి. ఇంగ్లీష్ పదాల్లో తప్పులు ఉండకూడదు. స్టోరీలను చక్కగా పేరాలుగా విభజించి రాయాలి. రెండు మార్కుల ప్రశ్నలు ఉంటే క్లుప్తంగా రాయాలి. ప్రతి జవాబుకు జవాబు మధ్య గ్యాప్ ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా బైపిసి, ఎంపీసీ విద్యార్థులు అవసరమైన ప్రశ్నలకు జవాబులు రాయడంతో పాటు తగ్గట్లు చిత్రపటాలు ఉంటే పెన్సిల్, స్కెచ్ పెన్సిల్ ను ఉపయోగించి చక్కటి చిత్రపటాలు గీయాలి.. కెమిస్ట్రీ, ఫిజిక్స్ పరీక్షల్లో జవాబులు రాసేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలి. ఈ రెండు సబ్జెక్టుల్లో కొన్ని లెక్కలు కూడా ఉంటాయి కనుక లెక్కలు చేసేటప్పుడు కచ్చితంగా సూత్రాలను ఉపయోగించాలి. కెమిస్ట్రీలో ఆర్గానిక్ ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు ఫార్ములాలు రాయాలి. ఈక్వేషన్స్ ఉన్నచోట తప్పకుండా తప్పులు లేకుండా వాటిని జవాబుతో పాటు పొందుపరచడం ఎంతో ముఖ్యం. ఈక్వేషన్ చూస్తేనే మీకు ఇచ్చిన ప్రశ్నకు సమాధానం కరెక్టుగా రాశారా లేదా అనే విషయం తెలిసిపోతుంది. సాధ్యమైనంత వరకు ప్రశ్నాపత్రంలో ఉన్న ప్రశ్నలకు అదే సీరియల్ లో సమాధానాలు రాస్తే చాలా మంచిది. అలా రాయటం అనేది మీ యొక్క జ్ఞాపకశక్తిని సూచిస్తుంది. అంతేకాకుండా జవాబుల పత్రాలు వాల్యూ చేసి ఉపాధ్యాయుడికి మీపై మంచి అభిప్రాయం ఏర్పడి మార్కులు కూడా మంచిగా వేయటానికి అవకాశం ఉంటుంది. ఇదిలా ఉండగా విద్యార్థులు చదువుకునేటప్పుడు కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. సంవత్సరం పొడుగునా పాఠ్యాంశాలలోని ప్రశ్నలన్నింటికీ జవాబులు భట్టి పెట్టే విద్యార్థులు పరీక్ష ముందు రోజు మాత్రం పాఠ్యాంశాల్లో పరీక్షలకు ఇచ్చే మార్కుల వెయిటేజీ ఆధారంగా జవాబులు చదువుకుంది చక్కటి ఫలితం ఉంటుంది. ఇంటర్ పరీక్షల్లో ప్రతి ప్రశ్నపత్రంలో ఆయా సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలకు అనుగుణంగా మార్కుల వెయిటేజీ ఉంది. ఏ పాఠ్యాంశంలో ఇన్ని మార్కులకు ప్రశ్నలు వస్తాయో వెయిటేజీ ఉంది. దీని ప్రకారం ప్రిపేర్ అయితే మంచి మార్కులు . సిలబస్ కూడా డెబ్భై శాతం నిర్ణయించడం, ఛాయిస్ ప్రశ్నలు ఎక్కువ వచ్చే అవకాశముంది. ఇంత చక్కని అవకాశాన్ని మీరందరూవినియోగించుకోవాలి. రాసే ప్రతి అంశాన్ని పాయింట్ల వారీగా చక్కని చేతిరాత ఉంటే మంచి మార్కులు సాధించొచ్చు. పరీక్షల సమయంలో పునశ్చరణపైనే దృష్టి సారించండి. కొత్త అంశాలు చదవాలని ప్రయత్నించకండి. ఇలా చేస్తే అయోమయానికి గురవుతారు.

## వృద్ధాశ్రమాల పేరుతో వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈనేపథ్యంలో గతంలో వివిధ రకాల వేడుకలు కుటుంబం సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ జరుపుకునే వారు. అయితే ఇటీవల స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా తదితర విప్లవాత్మకమైన మార్పుల్లో భాగంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పలు మార్పులు సంతరించుకున్నాయి. దింతో జన్మదినం, వివాహ వేడుకల రోజు, ఆదరణ కూడిక, వివిధ పార్టీ నాయకుల సంబందించిన కార్యక్రమాలు అనాధలు, వృద్ధుల నడుమ చేసుకుంటున్నారు. వారికి ఒక పూట భోజనం పెట్టటం, నగదు, వివిధ సౌకర్యాలు సమకూర్చే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఈ క్రమంలో ఆశ్రమాలపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, ఆశ్రమాన్ని నడపగల సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని కోరుకుంటున్నారు ప్రజలు. వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. ప్రధానంగా వృద్ధాప్య పింఛన్లు కొంతమంది ఆశ్రమం నిర్వాహకులు తీసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . అనారోగ్య సమయంలో ఆసుపత్రి ఖర్చులు, రోజువారి మందులకు వందల్లో ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని సమాచారం. అంతేకాకుండా దాతలు తెచ్చే భోజనాలు ఎక్కువ మొత్తంలో నిర్వాహకులు వారింటికీ తీసుకెళుతూ వీరికి మాత్రం అరకొర వడ్డిస్తున్నారని తెలుస్తోంది. దాతలు కోడి, వేట తదితర కూరలు పంపించిన సమయంలో నిర్వాహకులు ఎక్కువ మొత్తంలో వారింటికి చెరవేస్తూ వృద్ధులకు మాత్రం చారు వడ్డిస్తున్నారని చర్చించుకుంటున్నారు. పేరుకు సమాజ సేవ చేస్తున్నమని చెప్పుకుంటూ...ఇలా వృద్దులను కొంతమంది ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలుస్తోంది దింతో ఒకపక్క తమ పిల్లలు మరొక కొంతమంది ఆశ్రమ నిర్వాహకుల చేతుల్లో మోసపో తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆయా ఆశ్రమాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలి. అదేవిధంగా ఆశ్రమ నిర్వాహకులు వృద్ధాప్య పించను తీసుకోకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. ఆశ్రమంలో ఉండి ఎవరి మీద ఫిర్యాదు చేయలేనీ నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని చేయూతనివ్వాలని కోరుకుంటున్నారు.

# విశ్వ వ్యాప్తంగా తాగునీటి లభ్యత తగ్గుతోంది

**- భవిష్యత్తు తరాలకు నీటి విలువను తెలియపరచాలి - ఎస్ఆర్ఎంలో ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి వర్క్ షాప్**





**మంగళగిరి మేజర్ న్యూస్:**

జీవరాశి మనుగడకు ప్రాణాధారమైన తాగునీటిని పొదుపుగా వాడుకోవడం అత్యంత ఆవశ్యకమనీ, ఇదే విషయాన్ని దేశీయంగా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నీటిపై పరిశోధనలు సాగిస్తున్న నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్. ఆచార్య రాజశేఖర్ బాలసుబ్రమణియన్ పేర్కొన్నారు. విశ్వవ్యాప్తంగా తాగునీటి లభ్యత తగ్గుతోందనీ. వాతావరణంలో వస్తోన్న మార్పులు... నీటి కాలుష్యం, ఇతరత్రా కారణాల వల్ల వాలా ప్రాంతాల్లో తాగునీటి వనరులు తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ఎస్ఆర్ఎల యూనివర్సిటీలో నీటి అవసరాలు- సవాళ్లు- పరిష్కారాలు పేరిట రెండు రోజుల వర్క్ షాప్ జరిగింది, దేశీయంగా, అంతర్జాతీయంగా పేరున్న పలు యూనివర్సిటీ లలో నీటిపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, పేరున్న నిపుణులు వర్క్‌షాప్‌నకు హాజరయ్యారు. పెరుగుతున్న తాగు నీటి అవసరాలకు అనుగుణంగా నీటి వనరులను అభివృద్ధి చేసుకోవడానికి అంతటా కృషి జరగాలన్నారు. నీటి నిర్వహణలో అధునాతన పద్ధతులు పాటించాలని పలువురు నిపుణులు సూచించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, సృజనాత్మకతను జోడించి స్వచ్ఛమైన నీటిని పెంచుకోవాల్సిన ఆవసరం ఉందని వీరు అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా మాట్లాడుతూ, జల్ హీ జీవన్ అన్న నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నాడు.

భవిష్యత్తు తరాలకు నీటి విలువలను తెలియజేసి వనదులను అభివృద్ధి చేయాలని సూచించారు. నీటి విషయంలో ఎదురవుతున్న సవాళ్లను సైతం సమర్ధవంతంగా ఎదుర్కొని మానవాళి ప్రయోజనాలకు దోహదపడే పరిశోధనలు పెంచాలన్నారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ ముఖ్యఅతిథి రాజశేఖర్ సుబ్రమణియన్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ సీవి టామి , రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ , వర్క్ షాప్ కార్యనిర్వాహకులు డాక్టర్ రంగబాష్యం, డాక్టర్ కౌశల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రపంచ"గమనాన్ని మార్చేది "సైన్స్"

**-శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్లో సైన్స్ దినోత్సవం**



వినుకొండ మేజర్ న్యూస్:-భౌగోళిక ప్రపంచ గమనాన్ని, మానవుడి జీవితాలను మార్చే శక్తి సైన్స్ కి మాత్రమే ఉందనిశ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్లు సాయి కుమార్, బ్రహ్మయ్య పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టను రూపొందించారు. సైన్స్ యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు పలు రకాల దృశ్య మాలికలను ప్రదర్శించారు. మానవుని జీవిత గమ్యాన్ని సైన్స్ ఎలా నిర్దేశిస్తుందో కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా సైన్స్ అధ్యాపకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 28, 1928న సర్ సి.వి.రామన్ తన 'రామన్ ఎఫెక్ట్ 'ను కనుగొని ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపుతెచ్చారని, దానికి గుర్తుగా ఈ రోజును సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించు కోవాలని, సైన్స్ లో నూతన ఆవిష్కరణలను అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మానవ హృదయం, శరీర అవయవాలు, సైన్స్ పరికరాలు చిత్రాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో అత్యుత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



సత్తెనపల్లి మేజర్ న్యూస్ :"నోబెల్" గ్రహీత డాక్టర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని సర్ సీవీ రామన్ ప్రతిపాదించిన ఫిబ్రవరి 28 వతేదీని మన దేశంలో జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపు కుంటున్నా మని స్వామి వివేకానంద చైతన్య భారతి సంస్థ సభ్యులు శాస్త్రి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రంలో నీరు నీలి రంగులో ఉండటానికి కారణం పై పరిశోధన చేసి 1930 లో ఆసియాఖండంలో విజ్ఞానశాస్త్రం లో నోబెల్ బహుమతి పొందిన మొదటి శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, 1954లో భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించిందన్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులు కొల్లిపర కాశీ విశ్వనాథం సివి రామన్ చిత్రపటానికి పూలమాలార్పణ చేయగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ మరియు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు జక్కుల లక్ష్మీనారాయణ, డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహమును పుష్పమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ లోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమమునకు సంస్థ సభ్యులు శ్రీ అబ్బూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, నేడు శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో మనదేశం సాధిస్తున్న ప్రగతిని సంస్థ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ వివరించగా, సంస్థ ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, మురహరరావు, స్థానిక న్యాయవాది పూజల వెంకట కోటయ్యలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చలువాది సత్యనారాయణ, వేదాద్రి, తెంటు బాలాజీ,దేవరశెట్టి రవికుమార్, మట్టా సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ , కటకం కృష్ణ, తొమ్మొంద్రు సత్యనారాయణ, దేసుశేఖర్, అన్నం కృష్ణ.రామకోటయ్య, చంద్రశేఖర్ తదితరులు పురప్రముఖులు పాల్గొని సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

ప్రపంచం టైలర్స్ డే సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హౌవ్ కి సత్తెనపల్లి టైలర్స్ ఘన నివాళ్లు అర్పించారు. పట్టణంలోని వెంకటరమణ హెూటల్స్ సెంటర్లో సీనియర్ టైలర్ షేక్ సైదా ముందుగా విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి విలియమ్స్ టైలర్స్‌కి ఏ విధంగా ఉపయోగ పడ్డారో వివరించారు. రెడీమేడ్ వస్త్రాలు రావడంతో టైలరింగ్ వ్యవస్థ ఎంతగా కుంటు బడిందో తెలిపారు. ఈ వృత్తినే నమ్ముకుని వేరే వృత్తి చేయలేని వారు కష్టాలు పడుతూ టైలరింగ్ లోనే జీవనం సాగిస్తున్నారని షణ్ము ఖం వివరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రక్తపూతల నమూనాల సేకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్**

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు వ్యాధి నిర్ధారణ పరీక్షలపై సమీక్ష, పునఃశ్చరణపై స్థానిక సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రక్తపూతల నమూనాల సేకరణ అనంతరం ఎప్పటికప్పుడు స్టెయిన్ చేసి వ్యాధి నిర్ధారణలో అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యం తప్పక సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, మలేరియా సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, షేక్ నవీద్, దీపాల శ్రీనివాసరావు, శరత్, వేణుగోపాల్ కరిముల్లా, ల్యాబ్ టెక్నీషియన్లు , మలేరియా ఫైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని పెద్దవరం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ ద్వారా నోబెల్ ప్రైజ్ అందుకున్న భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ మరియు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు అందరికీ సైన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సైన్స్ డే ప్రత్యేకతను విద్యార్థులకు వివరిస్తూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. విద్యార్థులు సైన్స్ లో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్ డే కి సంబంధించిన డ్రాయింగ్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచి దూపాటి రత్నమ్మ సురేష్, పాఠశాల యస్ ఎమ్ సి చైర్మన్ చిన్న ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిగా మీసేవలు మరువలేం : ఎంఈఓ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

పట్టణంలోని యం.పి.పి (ఎస్.ఆర్.బి.ఎన్) పాఠశాల ప్రధానో పాధ్యాయుడు షేక్ ఖాదర్ మస్తాన్ పాఠశాలకు చేసిన సేవలు మరువ లేమని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పదవీ విరమణ కార్యక్రమానికి పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ చైర్మన్, న్యాయవాది యం.ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. మాస్టారు ఏ పని చేయటానికైనా





ముందుంటారని, ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చి పాఠశాల ప్రారంభ సమయానికి సిద్ధం చేశారన్నారు. రెండవ విద్యాశాఖ అధికారి రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగంలో పదవి విరమణ తప్పదన్నారు. ప్రధానోపాధ్యాయులు మృదుస్వభావి సౌమ్యుడు అన్నారు. ఎక్స్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఏడుకొండలు మాట్లాడుతూ గురువు ఎలా ఉండాలో చెప్పటానికి నిదర్శనం ఖాదర్ మస్తానని, ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా కాకుండా, ఇష్టంగా, ప్రేమగా చేసే వ్యక్తని, ప్రధానోపాధ్యాయులు సహకారం వాళ్ళనే త్వరితగతిన స్కూలు నిర్మాణం జరిగిందని, స్కూల్ నిర్మాణంలో ఆయన పాత్ర మరువ లేనిదాన్నారు.

స్కూల్ ఉపాధ్యాయులు సంధ్య, సైద, మహాబున్నిస, శ్రీలక్ష్మి ప్రధానోపాధ్యా యుల సహకారం మరో లేనిదాని చెదరని చిరునవ్వు ఎలాంటి పనులైన సునాయాసంగా చేసే నేర్పు ఆయన సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగళగిరి-తెనాలి-నారా కోడూరు మధ్య
# రోడ్లకు మహర్దశ

### మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభం




మంగళగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంగళగిరి – –తెనాలి– నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ పట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కీలక రోడ్లు, ప్రజలు నిత్యం రాకపోకలు అధికంగా సాగించే మార్గాలైన తెనాలి – గుంటూరు వయా నారా కోడూరు, తెనాలి – విజయవాడ వయా మంగళగిరి రహదారుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తెనాలి నుంచి గుంటూరు మార్గంలో నారా కోడూరు వరకు, తెనాలి – విజయవాడ మార్గంలో మంగళగిరి హైవే వరకు 4 లైన్లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అధికారులు డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. గుంతల రోడ్లతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. అనతి కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి – తెనాలి– నారా కోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీ పనులను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఇందు కోసం ప్రభుత్వం రూ. కోటి 12 వేలు విడుదల చేసింది. దీనితో అధికారులు, ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి డీపీఆర్ నివేదిక సిద్ధం చేస్తున్నారు. విస్తరణకు అవసరమైన కొలతలు సేకరిస్తున్నారు.

## ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత్ అగ్రగామిగా ఉండాలి

### డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను

గుంటూరు మేజర్ న్యూస్ :

ప్రపంచ వైజ్ఞానిక రంగంలో. భారత్ అగ్రగామిగా ఎదగాలని ఆ దిశలో మన విద్యార్థులను పరిశోధనాత్మక రంగంలోకి మరలించాలని డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను అన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఛౌతరా సెంటర్ గుంటూరు నందు డెమొక్రటిక్ పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను, సభకు అధ్యక్షత వహించిన ఖాసీం మాట్లాడారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనశాలను ప్రారంభించారు. ఉత్తమ ప్రదర్శన అందించిన. విద్యార్థులకు, సైన్సు ఉపాధ్యాయులకు డెమొక్రటిక్ పిఆర్టియు పక్షాన సర్ సివి రామన్ పురస్కారాలు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పి ఆర్ టి యు గుంటూరు జిల్లా నాయకులు జ్ఞానేశ్వర్ కుమార్ రాజా.

### ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలింగ్ సందర్భంగా జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలి –సిపిఎం

గుంటూరు మేజర్ న్యూస్ : ఈ నెల 27న జరిగిన కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీ తీవ్రమైన అక్రమాలకు పాల్పడిందని వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. నేడు బ్రాడీపేట సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, కే.నళినీకాంత్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్

### ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
### అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ కు నిర్ణయం
### ఎపి మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు
### మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ

మంగళగిరి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రానున్న అయిదేళ్లో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తేవాలన్న మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై వత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. సూపర్ -6 అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది. ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఎపి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో స్టార్టప్ లకు సహకా రం అందిస్తారు. రాష్ట్రంలోని అయిదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా టాప్ -100 యూనివర్సిటీలో ఎపి విశ్వవిద్యాల యాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఎపి ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగు ణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బిసి విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ 13వ వార్డు పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం, దుస్తులు, రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబానికి సంబంధిత సాయం అందజేశారు. బాబు జగ్జీవన్ రామ్ కాలనీకి చెందిన మాదుగాని నాగమణి నివాసం ఉంటున్న గుడిసె ఈ నెల 26న జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరపున



ఆర్థిక సాయం అందించారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన జీవీ ఆంజనేయులుకు నాగమణి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్, పట్టణ అధ్యక్షుడు ఆయుబుఖాన్,సౌదా జానీ, కౌన్సిలర్ పులి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు



మంగళగిరి మేజర్ న్యూస్:

మంగళగిరి ఈద్గా షాదీ మహల్ లో అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ గుంటూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిలపల్లి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి హాజరయ్యారు. సభను ఉద్దేశించి పోతినేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలల అధికారంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కల్లుగా చేసుకొని పరిపాలన చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్, పింఛన్ పెంపుదల, ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు, రోడ్ల పునర్నిర్మాణం తోపాటు అమరావతి, పోలవరం పనుల్లో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం బడ్జెట్లో జూన్ నుంచి తల్లికి వందనం అమలుపరుస్తామని చెప్పారన్నారు. టైలర్స్ అభివృద్ధికి ప్రతి నియోజకవర్గంలో మూడు వేలకు తగ్గకుండా కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. టైలర్స్ కు కార్పొరేషన్, 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ కు పింఛన్లు వంటి కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. చైర్మన్ చిల్లపల్లి మాట్లాడుతూ గతంలో టైలర్ వృత్తిలో పురుషులు మాత్రమే ఉండేవారని, ప్రస్తుతం మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని కూటమి ప్రభుత్వం అందరి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. టైలర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాజీ చైర్మన్ గంజి మాట్లాడుతూ మార్కెట్లోకి రెడీమేడ్ దుస్తులు రావడంతో టైలర్స్ కు కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రభుత్వాలు టైలర్స్ ను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అయితే కూటమి ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, సిపిఎం నాయకులు పిల్లలుమర్రి బాలకృష్ణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, కోశాధికారి చాదరాసుపల్లి భాస్కర్, నాయకులు నల్లమోలు సుబ్రహ్మణ్యం, తిరువీధుల భావన్నారాయణ, షేక్ రజాక్, బాపనపల్లి అంజయ్య, మర్రి శివ బ్రహ్మం, పఠాన్ నాగూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. సభలో మహిళా టైలర్ శారద, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చిత్రాన్ని వస్త్రంపై ఎంబ్రాయిడింగ్ చేసిన చిత్రాన్ని పోతినేని ఆవిష్కరించారు. తొలుత కుట్టు మిషన్ ప్రదాత విలియమ్స్ హెూవే చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# సీసీ రోడ్లు పనుల పరిశీలన



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలో ని మారెళ్ళవారిపాలెం, మూలకలూరు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆమెతోపాటు ఏపీవో ఆంజనేయరాజు ఉన్నారు.

# డ్రైన్లు నిర్మాణం చేశాకే రోడ్లు నిర్మాణం చేపట్టాలి

## -నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా రోడ్లు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో తొలుత డ్రైన్లు నిర్మాణం చేసిన అనంతరమే రోడ్లు నిర్మాణం చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెడ్డిపాలెం, గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ల వారీగా ఎండ్ టు ఎండ్ నూతన రోడ్ల ఏర్పాటు ప్రతిపాదనలు ఉండాలన్నారు. ప్రధానంగా డ్రైన్ల నిర్మాణం చేసిన అనంతరమే రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య అధికారులకు, శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టం చేశారు.పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్: చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్ నిలిచిందన్నారు ప్రభుత్వ ఛీప్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం... దానికి పరిష్కారాలు చూపగల ముఖ్యమంత్రి చంద్ర బాబు సామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూ. 3,22, 359కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో అన్నిరంగాలు, అన్నివర్గాల వారికి అండగా నిలిచే ప్రయత్నం చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఒకవైపు అప్పులు, వడ్డీలకే రూ. 60వేలకోట్లు కట్టాల్సి వస్తున్న తరుణంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం రూ.75వేల కోట్ల వరకు కేటాయి ంపులు చేయడం ఆయావర్గాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి ఉదాహరణగా పేర్కొ న్నారాయన. అన్నమాట ప్రకారం తల్లికి వందనం అమలుకు రూ. 9వేల 407 కోట్లు, అన్నదాత సుఖీ భవకు రూ. 6వేల 30కోట్లు ఇవ్వడాన్ని సూపర్‌సిక్స్ పథకాల అమల్లో తిరుగులేని ముంద డుగుగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ పెన్షన్లకు రూ. 27వేల 518కోట్లు కేటాయించడ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు సహా లబ్ధిదారులందరికీ భరోగా నిలిచారన్నారు. పోలవరానికి రూ. 6వేల 705కోట్లు, అమరావతికి రూ.6వేల కోట్లు కేటాయించడం ద్వారా వాటి పూర్తిపై విశ్వాసం కలిగించారన్నారు. విద్యారంగానికి దాదాపు రూ.40వేల కోట్ల కేటాయింపులతో రాష్ట్ర భవితకు పెద్దపీట వేయడం ఎంతో సంతోషకరమైన విషయంగా పేర్కొన్నారు. వీటన్నింటి ద్వారా బ్రాండ్ ఏపీపై తిరిగి నమ్మకం కలిగించడం, పెట్టుబడులు, పరిశ్రమలను ఆహ్వానించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 73 వరకు కేంద్ర ప్రాయోజిత పథకాలను తిరిగి ఉపయోగించుకోవాలని నిర్ణయించడం మంచి పరిణామం. తద్వారా కేంద్రం నుంచి భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంటుంది. వ్యవసాయం నుంచి ప్రజల వైద్యారోగ్యం వరకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందన్నారు.

# ఘనంగా హెడ్ కానిస్టేబులి ఆత్మీయ వీడ్కోలు



పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :

పల్నాడు జిల్లా పోలీసు విభాగం డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ నందు పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్నిని ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్. పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు 28.02.2025 పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ విరమణ చేసిన AR HC 469 బాల. బ్రహ్మానంద రెడ్డిని వారి కుటుంబ సభ్యులతో కలిపి జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్. సాలువ కప్పి ఘనముగా సన్మానం చేసి పూలమాల లతో సత్కరించి, జ్ఞాపికను అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు. వారి భావి జీవితం నిండు నూరేళు ఆయు రారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి తనను కలవచ్చని భరోసా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు AR అడిషనల్ ఎస్పీ V. సత్తి రాజు , AR డి.ఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి , ఆర్ఐ వెల్ఫేర్ L.గోపీనాథ్ , AO K.V.V రామారావు మరియు ఆంధ్ర ప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ T.మాణిక్యాల రావు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారుల తీరుపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం

## - అధికారుల ధోరణితో కుంటుపడిన అభివృద్ధి



తెనాలి, మేజర్ న్యూస్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ధోరణితో తెనాలి పట్టణంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. పలు పనులకు టెండర్లు పిలచి నెలలు దాటుతున్న పనులు ప్రారంభం కావటం లేదు. కనీసం కౌన్సిలర్‌లు చెప్పిన ప్రజా సమస్యలను కూడ పరిష్కరించడంలోనూ అధికారులు అలసత్వంగా వ్యవహరిస్తున్నారు అంటూ పలువురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభించి అజెండాలోని అంశాలు చదివి ఆమోదించారు. అనంతరం పినపాడు పార్కులో ఎన్నికల కోడ్ రాకముందు ప్రారంభించిన పనులు ఎందుకు అపేశారని 26వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. సదరు పని ఎంతో అత్యవసరమని చెప్పినా ఎందుకు చేయటం లేదని అసహనం వ్యక్తం చేశారు. తెనాలి పురపాలక సంఘ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న జాప్యం వల్ల పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. సకాలంలో బిల్లులు రూపొందించటం లేదనే ఆరోపణ ఉన్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్లతో మాట్లాడి బిల్లులపై వారికి భరోసా కల్పించడంలో కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. కాంట్రాక్టర్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో పలు మార్లు సమీక్ష జరిపామని, 65 ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసిందని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. కొద్దిరోజుల్లో ఇంజనీరింగ్ విభాగంలో పూర్తి మార్పులు తెస్తామని హామీ ఇచ్చారు. కబేళా వంతెన వద్ద ఉన్న పడమర కాల్వకు ఫెన్సింగ్ లేకపోవడం వలన అనేక మంది దానిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని, పెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు రూ.3లక్షలు 15నెలల క్రితం మున్సిపాలిటీ మంజూరు చేసిందని, కానీ నేటిని పనులు ప్రారంభం కాలేదని 22వ వార్డు షేక్ దుబాయ్‌బాబు తన అసహనం వ్యక్తం చేశారు. చినరావూరు తోట గేటు వద్ద వర్షాకాలంలో నీరు నిలిచిపోవుతుందని అక్కడ రోడ్డు ఏర్పాటు చేయాలని గతంలో కోరడం జరిగిందని 13వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కుర్రా సుజాత తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు పూర్తిగా రోడ్డు వేయకుండా సగమే వేశారని, దీనివలన ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కమిషనర్ రూ.10లక్షలే రోడ్డు కేటాయించడం వలన సగం రోడ్డువేయడం జరిగిందని ఇన్‌ఛార్జి ఎంఈ శ్రీనివాసరావు తెలిపారు. మిగిలిన రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 4వ వార్డు, 26వ వార్డులలో కల్వర్టు నిర్మాణాలకు టెండర్లు పిలిచిని నేటికి పనులు ప్రారంభించలేదని కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, షేక్ ఇస్మాయేల్‌లు తెలిపారు. పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెనాలి పట్టణంలో రక్షిత మంచినీటి పథకం చాలా అస్తవ్యస్తంగా ఉందని, కుళాయి కనెక్షన్‌లు ఉన్న కొందరికి నీరు రావడం లేదని 17వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అన్నం పిన్నారావు తెలిపారు. పూర్తిగా ప్రక్షళన చేయాలని కోరారు. కౌన్సిలర్లు తెలియజేసిన అంశాలు నోటు చేసుకోవడం జరిగిందని, అన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం సమావేశాన్ని ముగించారు. సమావేశంలో వైస్‌చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## చింతమనేని అప్పమాంబ (93) మృతి



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామమునకు చెందిన చింతమనేని అప్పమాంబ 93 శుక్రవారం స్వగృహంలో మృతి చెందారు. అప్ప మాంబకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె విదేశాల్లో ఉంటున్నారు. కాగా ఒక కుమారుడు మృతి చెందారు. మరో కరు డాక్టర్ పిచ్చయ్య చౌదరిప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీగా విదేశాల్లో పేరు పొందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ పిచ్చయ్య చౌదరితో పాటు కుటుంబ సభ్యులు గ్రామానికి. తరలివచ్చి నివాళులర్పించారు. శనివారం అంత్యక్రియలు జరుపనున్నట్లు కుమారుడు పిచ్చయ్య చౌదరి తెలిపారు. డాక్టర్ పిచ్చయ్య చౌదరి ఇటీవల తల్లిదండ్రుల పేరు మీద విమలానంద ఆశ్రమం నందు సద్గురు శుభవే.ది.కకు భారీ విరాళమును అందజేశారు . గ్రామ అభివృద్ధికి కూడా సహాయ సహకారాలు అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

## టీడీఎల్పీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్**

అసెంబ్లీ కమిటీ హాల్ నందు సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు...

# ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్**

శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నరసరావుపేట పట్టణంలో రైల్వే స్టేషన్ సమీపంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ నందు పూనూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆశ్రమం నందు టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. 25 సంవత్సరాలు పైబడి టైలరింగ్ వృత్తి నిర్వహిస్తున్న తొమ్మిది మందిని గుర్తించి మెమెంటో, శాలువ, గిఫ్ట్‌లతో సత్కరించడం జరిగినది. ముఖ్యఅతిథిగా బత్తుల మురళి, ఆత్మీయ అతిథిగా వెల్లంపల్లి కేశవరావు, సభాధ్యక్షులుగా చేగు వెంకటేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహకురాలు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూనూరి కృష్ణకుమారి, రాఘవేంద్ర చెరువు ట్రస్ట్ కోశాధికారి పల్లకి కృష్ణ సౌజన్య, శ్యామలాదేవి, రావి క్రింది వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సత్కారం పొందిన వారిలో నేరెళ్ల విజయలక్ష్మి, కే సీతా మహాలక్ష్మి, ఏ నాగలక్ష్మి, పాత ధనలక్ష్మి, షేక్ షబీనా, షేక్ నాగూర్ మౌలాబి, అంజనీ సింగ్, షేక్ సుభాని, విజయ ఉన్నారు.


## చికిత్స పొందుతూ మృతి చెందిన బాలుడు

**వినుకొండ మేజర్ న్యూస్**

ముళ్ల కంపలో గుర్తించిన బాలుడుచికిత్స పొందుతూ మృతి సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వినుకొండ మండలం పాకాల గ్రామ సమీపంలో ముళ్లకంపలో అప్పుడే పుట్టిన బిడ్డను గుర్తించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు సంగతి విదితమే... శిశువును ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించి. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.చికిత్స పొందుతూ శిశువు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



# రేపు ఉచిత కంటి వైద్య శిబిరం..



యడ్లపాడు, మేజర్ న్యూస్: మండలపరిధి లోని బోయపాలెం అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్లు ఆవరణ నందు రేపు అనగా ఆది వారం శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారి సౌజన్యం తో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు తెలిపారు. మిల్లు ఆవరణ నందు శుక్ర వారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీర్తి శేషులు సామినేని పానయ్య స్మారకార్థం గత పదిహేనేళ్లుగా ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించుచున్నామని,ఈ సంవత్సరం మార్చి 2వ తారీఖు న అనగా ఆదివారం ఉదయం 7.00గం నుండి మధ్యాహ్నం 2.00గం వరకు శ్రీ అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ఆవరణ బోయపాలెం నందు శంకర కంటి ఆసుపత్రి వారి వైద్య బృందంతో వైద్య శిబిరం నిర్వహించబడునని తెలిపారు. కావున పరిసర గ్రామాల ప్రజలు కంటి శుక్లములకు సంబంధించిన సమస్యలతో బాధపడుచున్న వారందరు ఈ అవకాశం సద్వినియోగము చేసుకోవలసినదిగా ఆయన కోరారు. ఈ సమావేశం లో ఆయన తో పాటు, మిల్లు ఎండి సామినేని ఫణి కుమార్, మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి తెప్పోత్సవం



పెదకాకాని మేజర్ న్యూస్:- పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివ రాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో భాగముగా శుక్రవారము శ్రీభ్రమ రాంబ అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనము ఇచ్చినారు. ఉదయం గం. 5 లకు సుప్రభాతసేవ, మహాహారతులు, గం. 9 లకు శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు అనంతరము పూర్ణాహుతి, వసంతోత్సవము, త్రిశూల స్నానము, రాత్రి గం.10.30కి ధ్వజావరోహణము తదితర శైవాగమ క్రతువులు దేవస్థాన స్థానాచార్యులు పొత్తూరి సాంబశివ రావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు పర్యవేక్షణలో నిర్వహించినారు. సాయంత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము ప్రత్యేక పూల అలంకరణతో ఏర్పాటు చేసిన హంస వాహనముపై దేవస్థాన ఉత్తర భాగమున గల తటాకము నందు వివిధ శాఖల సహకారముతో నిర్వహించినారు. తెప్పోత్సవము నందు ఆలయ అర్చకస్వాములు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పోలీసుశాఖ, అగ్నిమాపకశాఖ, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు తెప్పోత్సవము నందు పాల్గొన్నారు. కోటాలము, కూచిపూడి నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినారు. భక్తులకు పులిహోర తదితర ప్రసాదములు భక్తులకు పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట

## ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :**

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎస్సీలకు 20వేల కోట్లకు పైగా కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి నేతలకు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఎస్సీలకు ఒక్క రూపాయి కూడా జగన్మో హన్ రెడ్డి కేటాయించకపోగా దళితులను దారుణంగా అవమాన పరిచారని ఎద్దేవా చేశారు. కేటాయించిన బడ్జెట్ ద్వారా ఎస్సీ కుటుంబాలలో ఎస్సీ కార్పొరేషన్ అందించే లోన్ లు ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది అని,ఎస్సీల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి నేతలకు రాష్ట్రంలో ఉన్న దళితులందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాని, దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అలేటి జయరాజు, లూర్ధ రాజు, అనిల్, రమేష్ పాల్గొన్నారు.

# జాప్ నూతన కమిటీ ఎన్నిక

గుంటూరు మేజర్ న్యూస్ : జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర 16 కమిటీని ఫిబ్రవరి 25 తేదీన 2025 ఫౌండర్ ప్రెసిడెంట్ ఉప్పల్ లక్ష్మణ్, ఎన్ యు జెఐ జాతీయ మాజీ అధ్యక్షులు నేషనల్ జర్నలిస్ట్ యూనియన్, రవి మీనాక్షి సుందరం జనరల్ సెక్రెటరీ, రాజేంద్రనాథ్ వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ గా జి శివకుమార్ అబ్జర్వర్ గా నియమిస్తూ 2025-2026 జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి 26 జిల్లాలు మొత్తం పాల్గొని ఆ కమిటీల యొక్క ఓటింగ్ ద్వారా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ ప్రెసిడెంట్ ఉప్పల్ లక్ష్మణ్ మాట్లాడుతూ 16వ బ్యాలియన్ 2025-26 నూతన కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని గతంలో మాదిరిగానే ఈ నూతన కమిటీ ఉత్సాహంగా ముందుకు వెళ్తారని, జర్నలిస్టు సమస్యల పైన ప్రతి జిల్లాలోనూ రాష్ట్రంలోనూ సమస్యల పోరాటంలో ముందుంటారని ఆశిస్తున్నామన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కమిటీ వివరాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నూతన కమిటీలుగా రాష్ట్ర అధ్యక్షులుగా రవీంద్రబాబు( రవితేజ),ఎడిటర్ ఇన్ చీఫ్ రవికిరణాలు నెల్లూరు జిల్లా,ఎ సూర్యనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిపోర్టర్ కడప జిల్లా, ఎస్ భాను ప్రసాద్ ట్రెజరర్ సీనియర్ రిపోర్టర్ తిరుపతి జిల్లా, వి సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ రిపోర్టర్ విజయవాడ, కే రామచంద్రారెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఎడిటర్ ఇన్ చీఫ్ అనంతపురం జిల్లా, కళారా సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ రిపోర్టర్ విజయనగరం,లక్ష్మీపతి సెక్రెటరీ చిత్తూరు జిల్లా సీనియర్ రిపోర్టర్, కృష్ణ సెక్రెటరీ విశాఖపట్నం సీనియర్ రిపోర్టర్,ఎ సునీల్ కుమార్ ఈసీ మెంబర్ ఎడిటర్ సూర్య పత్రిక ఆదోని కర్నూలు జిల్లా, బి నాగేశ్వరరావు ఆర్గనైజ్ సెక్రెటరీ నరసరావుపేట సీనియర్ రిపోర్టర్, జి శివకుమార్ ఆర్గనైజ్ సెక్రెటరీ విజయవాడ సీనియర్ రిపోర్టర్, టి రామాంజనేయులు ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంగళగిరి సీనియర్ రిపోర్టర్ వీరితో పాటుగారాష్ట్ర కమిటీ లోకి వలుపురు వ్యక్తులను తీసుకున్నామని తెలిపారు. ఎం ఎల్లారెడ్డి అన్నమయ్య జిల్లా, కే లలిత కుమారి సీనియర్ రిపోర్టర్ పల్నాడు జిల్లా ఈ కందస్వామి, సీనియర్ రిపోర్టర చిత్తూరు జిల్లా జేవీఆర్ వర్మ విజయనగరం జిల్లా సీనియర్ రిపోర్టర్,కే మురళి నెల్లూరు జిల్లా సీనియర్ రిపోర్టర్ ఎస్ లక్ష్మణరావు అనకాపల్లి ఎస్ శ్రీనివాసులు రిపోర్టర్ గుంటూరు జిల్లా 19. ఈ బాలచంద్ర సీనియర్ రిపోర్టర్ తిరుపతి 20. ఈ బొమ్మ శెట్టిమోహన్ మైదుకూరు కడప జిల్లా21. సుధాకర్ సీనియర్ రిపోర్టర్ ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా పై తెలిపిన వారందరికీ కూడా నామినేషన్ల ద్వారా ఎలక్షన్లో ఎన్నుకున్నారు వీరందరికీ కూడా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 26 జిల్లాల యొక్క ప్రెసిడెంట్లు సెక్రటరీలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గౌరవ సలహాదారుగా ఉప లక్ష్మణ్, చైర్మన్ కడప జిల్ల శశి, వైస్ చైర్మన్ విశాఖపట్నం జిల్లా రాజు వైస్ చైర్మన్ గుంటూరు జిల్లా రమేష్ మెంబర్ గా పల్నాడు జిల్లా పి వెంకటేశ్వరరావు ఒంగోలు జిల్లా పై కమిటీని లేబర్ కమిషన్, సమాచార కమిషనర్ కు అందజేయడం జరిగింది.

## సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణంలోని సబ్ జైల్ ని సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.విజయ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ముందుగా అక్కడ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నవ లేవా అనే దాన్ని నిశితంగా పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న ఆహార పదార్థాలను మరియు సరుకుల నాణ్యత పరిశీలించారు. నూతనంగా వచ్చిన తరువాత తొలిసారిగా సందర్శించారు. అక్కడ ఉన్న రిమాండ్ ముద్దాయిలను సౌకర్యాలు, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు . ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయం అందించే సదుపాయం చట్టం మీకు అందిస్తుందన్నారు. ఆయన వెంట ప్యానల్ న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు మరియు జైలు సూపరిడెంట్ వెంకటరత్నం లు పాల్గొన్నారు.

# బడ్జెట్లో గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయింపు

## హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బృందావన్ గార్డెన్స్ లోని కేంద్ర మంత్రి పెమ్మసాని కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబునాయుడు 2024 - 25 రాష్ట్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులను కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు పార్లమెంట్లో 50 ఏళ్ల కల అయిన గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ కోసం టిడిపి ప్రభుత్వం 2014 - 19 మధ్యలోనే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించింది తిరిగి మేము మళ్లీ వచ్చిన తర్వాత గడిచిన ఎనిమిది నెలల కాలంలో మరి నీ వివరాలు సేకరించి, నూతనంగా డి పి ఆర్ లు తయారు చేయించి, నిధులు కేటాయింపజేయడంలో విజయవంతం అయ్యామని చెప్పడానికి గర్విస్తున్నాము రాష్ట్రంలో అధికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 100 కోట్లు భూ సేకరణకు, విస్తరణకు రూ.300 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారు.441 ఎకరాలు భూ సేకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించింద ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కి నా ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ ప్రాంతవాసులకు ఈ ఛానల్ ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఆధునికీకరణకు మరో రూ. 650 కోట్లకు ప్రతిపాదనలు పెడుతున్నాము. రాబోయే ఎన్నికల్లోపు ఆ విస్తరణతో పాటు ఆధునికీకరణ పనులు కూడా పూర్తి చేస్తామని ఈ విధంగా స్పష్టం చేస్తున్నాం.

**నీటి సరఫరా ఇబ్బందులపై పరిష్కారం**

గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో తెలంగాణ నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకు కొద్ది రోజుల క్రితం నీటి సరఫరాను ఇరిగేషన్ అధికారులు నిలుపుదల చేశారు.ఈ ఫలితంగా రైతులు ఆందోళన చేశారు. అనంతరం రైతుల సమస్యలు వివరిస్తూ అధికారులతో మాట్లాడగా కృష్ణా పశ్చిమ డెల్టా నుంచి 1200 క్యూసెక్కులను తీసుకు రాగలిగాం మాకు సహకరించిన నిమ్మల రామానాయుడు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఒక సమర్థవంతమైన పాలన ఉన్నప్పుడు ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది, ఇంట్లో కూర్చుని కబుర్లు చెబుతూ, ఒక అసమర్ధ పాలన ఎలా నడిచింది అనేది ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి ఒక ఉదాహరణ. రూరల్ డెవలప్మెంట్ శాఖ నాకు సంబంధించిందే కాబట్టి ఇండియా మొత్తం మీద ఏ ప్రభుత్వం అయితే ఆయా పలనాటి వేగవంతంగా చేస్తుందో ఆ రాష్ట్రానికి ఇన్సెంటివ్ కింద నిధులు అందజేస్తారు. తాను కేంద్ర ప్రభుత్వం లో ఉండడంవల్ల రూరల్ ల్యాండ్ రికార్డ్స్, అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ ను డిజిటలైజ్ చేయడం వలన ఆంధ్రప్రదేశ్ కు రు. 400 కోట్ల ఇన్సెంటివ్ అందింది. అలాగే ఫార్మర్స్ రిజిస్టర్ చేయడం వల్ల మరో రూ. 75 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు అందిపుచ్చుకోగలిగాం ఇతర ఏ రాష్ట్రాలు రూ. 50 - 75 కోట్ల కంటే ఎక్కువ తీసుకురాలేకపోయారు. ఆ నాలుగైదు వందల కోట్లు తీసుకురాగలిగాం కాబట్టి, మా గుంటూరు ఛానల్ కు ప్రస్తుతం కేటాయించిన నిధులను కేటాయించాలని కోరడంతో తెచ్చుకోగలిగామని వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు ధూళిపాల నరేంద్ర కుమార్, మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు తదితరులు కూడా పాల్గొన్నారు.

## గురజాల గొప్పతనాన్ని గుర్తుచేసిన యరపతినేని

### టీడీఎల్పీ సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రయాణం, 2014 లో ప్రభుత్వ ఏర్పాటులో గురజాల నియోజకవర్గం, యరపతినేని ప్రత్యేకత, ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. శుక్రవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన టీడీఎల్పీ కీలక సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. 2014లో తెలుగుదేశం పార్టీ పునరాగమనం, ప్రభుత్వ ఏర్పాటులో ఇక్కడి నుంచే నాంది ప్రస్తావన జరిగిందన్నారు. 2013 సెప్టెంబర్ 1న ఆత్మగౌరవ యాత్ర... ఎక్కడ నుంచి మొదలుపెట్టాలని ఆలోచిస్తున్నప్పుడు యరపతినేని ముందుకు వచ్చి గురజాల నియోజకవర్గం నుంచి ప్రారంభించాలని కోరారని తెలిపారు సీఎం చంద్రబాబు. ముందుకొచ్చి యాత్ర చేపట్టిన దగ్గర్నుంచి యరపతినేని దగ్గరుండి విజయవంతం చేశారన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆ ఆత్మగౌరవ యాత్రతో విజయం సాధించి 2014లో అధికారంలోకి వచ్చామని గుర్తు చేసుకున్నారు సీఎం చంద్రబాబు.

## పల్నాడు జిల్లాలో 77.33 శాతం పోలింగ్ నమోదు

### మొత్తం 57238 గాను 44263 ఓట్లు పోలయ్యాయి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం పులి చెదురు ముదురు సంఘటనల మినహా ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తెల్లవారుజామున ఎనిమిది గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పల్నాడు జిల్లాలో మొత్తం 57238 పట్టభద్రుల ఓట్లు ఉండగా, వాటిలో 37973 పురుష ఓటర్లు, 19261 మంది మహిళా ఓటర్లు, 4 తర్డ్ జెండర్ ఓట్లు ఉన్నారు. ఎన్నికల నియమావళి నిర్దేశించిన సమయానికి మొత్తం 44263 ఓట్లు పోల్ కావడంతో 77.33 శాతం ఓటింగ్ నమోదయినట్లు జిల్లా ఎన్నికల అధికారి మురళి ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 90 పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులను పటిష్ట బందోబస్తు మధ్య గుంటూరు తరలిస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, త్రాగునీటి సరఫరా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, త్రాగునీటి సరఫరా సమ్మర్ యాక్షన్ ప్లాన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఎంఎస్ఎంఈ సర్వే, అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మార్చి నెలలో పెన్షన్ల పంపిణీకి జారీ చేసిన నూతన మార్గదర్శకాలు, రానున్న వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందుల లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజలు అందిస్తున్న అభిప్రాయాలు, ఎంఎస్ఎంఈ సర్వే, ఇండస్ట్రీయల్ పార్కుల ఏర్పాటు పై జిల్లాల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డీపీఓ సాయికుమార్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవరి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మీ పాల్గొన్నారు


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

- పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
- జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
- ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
- ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
- జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
- చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
- శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
- వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
- బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
- చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
- యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
- వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
- డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
- వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
- జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
- బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
- రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
- ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
- కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
- డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
- పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
- ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
- అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
- బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
- వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
- పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
- టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
- పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
- ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
- ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
- డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
- రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
- ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
- షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
- పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
- నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
- రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
- వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.